



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం 15 ఫిబ్రవరి 2026


## హర హర మహదేవ్...

# శివోహం



**సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి**

మనకు సాధారణంగా ప్రతినెల కృష్ణచతుర్దశి రోజున 'శివరాత్రి' వస్తూనే ఉంటుంది. దానిని 'మాసశివరాత్రి' గా భావించి శివానుగ్రహం పొందుటకు మహేశ్వరుడు ఆ రోజు ఈశ్వరునకు విశేష పూజలు చేయిస్తూ ఉంటారు. అందులో అత్యంత విశిష్టమైనది, మాఘ బహుళ చతుర్ధశినాడు వచ్చేది



## " మహాశివరాత్రి " ప్రత్యేక కథనం

'మహాశివరాత్రి' పర్వదినం. ఇది శివపార్వతులకు ఎంతో ప్రీతికరమైనది.
శివాయ గౌరీ వదనాబ్జ భృంగ సూర్యాయ దక్షాధ్వర నాశకాయ
శ్రీ నీలకంఠాయ వృషధ్వజాయ తస్మై శ్రీకారాయ

మిగతా 2 లో..

## నియమాలకనుగుణంగా...

# మున్సిపల్ చైర్ పర్సన్ / వైస్ చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహణ

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

మెదక్, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ / వైస్ చైర్‌పర్సన్ పరోక్ష ఎన్నికలను ఈ నెల 16.02.2026న సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. శనివారం మెదక్ మున్సిపాలిటీలో 16వ తేదీన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పరోక్ష ఎన్నికల

మిగతా 6లో..

## పట్టుదలతోనే ఉన్నత శిఖరాలు

- ప్రముఖ పర్వతారోహకురాలు మాలావత్ పూర్ణ
- విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కోసం చదువుతో పాటు క్రీడా పోటీలు
- విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్‌పర్సన్ రాణి రుద్రమ దేవి




**పటాన్ చెరు మేజర్ న్యూస్....**

. విద్యార్థలు పట్టుదలతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రముఖ పర్వతారోహకురాలు

మిగతా 2 లో..

## ప్రజల దాహార్తి తీర్చడమే నా లక్ష్యం

3లో..

## నేటి నుండి గట్టు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు..

5లో..

## పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలి

5లో..

### ప్రజా ప్రతినిధులను కలిస్తేనే

# ఇంటి అనుమతులా?

### నిర్మాణదారులకు 'ముందుగా మమ్మల్ని కలవాలి' ఆదేశాలు?



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో ఇళ్లు, వ్యాపార సముదాయాల నిర్మాణాలకు సంబంధించి కొత్తగా ఎన్నికైన కొందరు ప్రజా ప్రతినిధులు ముందుగా తమను కలవాలని సూచిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామపంచాయతీ పరిధిలో నిర్మాణం చేపట్టే ముందు తమను సంప్రదించి, తద్వారా మాత్రమే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలని సమావేశాల ద్వారా సూచనలు జారీ చేస్తున్నట్లు సమాచారం.

మిగతావన్నీ మేమే చూసుకుంటాం

నిర్మాణదారులు సంబంధిత పత్రాలు తమకు సమర్పిస్తే

మిగతా 2 లో..

# హర హర మహదేవ్...

# శివోహం



(మొదటి పేజీ తరువాయి..)

నమశ్శివాయ॥ (శివపంచాక్షరీ స్తోత్రం)ఇట్టి మహేశ్వరుడు నిర్గుణ నిరాకార పరబ్రహ్మ సర్వవ్యాపకుడు. సర్వాంతర్యామియై ఈ చరాచర ప్రపంచం అంతట వ్యాపించి ఈ సహజ లక్షణాలతో ఆయన నిరాకారుడయ్యాడు. కాని భక్తులను అనుగ్రహించేందుకు, ఆశీర్వదించేందుకు, సగుణాకార, నిర్గుణాకారాల ప్రతిరూపమే ఈ శివలింగ రూపమని, మిగిలిన దేవతలవలె 'శిరము' మొదలైన ఇతర అవయవములు లేవు కాబట్టి ఈ దేవదేవునకు లింగమే ప్రతీకగా, లింగపూజను నిరాకార ఆరాధనగా చేస్తూ ఉంటారని దైవజ్ఞులు చెబుతారు. ఇక ఈ 'ఈశ్వరుడు' లింగోద్భవమూర్తిగా అవతరించుటకుగల కారణం ఏమిటో తెలుసుకుందాం. దీనికి ఒక పురాణగాథ కలదు. ఒకసారి బ్రహ్మ, విష్ణుమూర్తుల మధ్య అహంకారం తలెత్తి అది చివరకు ఎవరెవరు ఎంతటి గొప్పవారో తేల్చుకోవాలనే స్థితికి పోటిపడసాగినారు. వారిని గమనిస్తున్న పరమశివుడు వార్కి కలిగిన అహంభావాన్ని అణగదొక్కి వారి ఇద్దరికీ చక్కని గుణపాఠం చెప్పాలనే ఉద్దేశ్యముతో "మాఘమాసం చతుర్దశినాడు" వారి ఇరువురకు మధ్య 'జ్యోతిర్లింగం'గా రూపుదాల్చాడు. వారు ఇరువురు ఆలింగం యొక్క ఆది అంతాలను తెలిసుకోవాలని విష్ణుమూర్తి వరాహ రూపందాల్చి జ్యోతిర్లింగం అడుగుభాగాన్ని వెతుకుతూవెళ్ళగా; బ్రహ్మదేవుడు హంస రూపందాల్చి ఆకాశం అంతా ఎగిరాడు. చివరకు కనుక్కోలేక ఓడిపోయి పరమేశ్వరుని శరణువేడుకుంటారు. అప్పుడు ఆ పరమశివుడు తన నిజరూపంతో దర్శన మిచ్చి అనుగ్రహించి వారి అహంకారాన్ని పోగొట్టినాడు. దానితో బ్రహ్మ విష్ణువులు పరమేశ్వరుని ఆధిక్యతను గుర్తించి వానిని విశేష పూజలతో సేవించి కీర్తించినారు. ఆ పర్వదినమే 'మహాశివరాత్రి' అయ్యింది. శివపద మణిమాలలో 'శి' అనగా శివుడనియు 'వ' అనగా శక్తి రూపమని చెప్పబడియున్నది. ఈ 'శివరాత్రినాడు' విశేషమైన కాలం 'లింగోద్భవకాలం'. ఈ కాలం రాత్రి 11-30 నుండి 1 గంట వరకు ఉంటుందట! ఆ సమయంలో నిర్మల మనస్సుతో శివపంచాక్షరీ జపిస్తూ ఉపవాస దీక్షతో 'పార్థివ లింగానికి ' పుజాభిషేకాలుచేసి మొదటి జాములో పాలతోను, నాల్గవ జామునందు తేనెతోను అర్చించిన ఉమాశంకరులకు అత్యంత ప్రీతికరమని, అలాగునే లక్షబిల్వార్చన ఆచరించిన వారికి విశేష పుణ్యఫలం సిద్ధిస్తుందని, శివునిచే విసర్జించబడిన 'మొగలిపూవులతో' శివారాధన కనుక చేస్తే ఆ రోజు విష్ణుమూర్తి ప్రీతికొరకై స్వీకరించి వార్కి సహస్రాశ్వమేధ ఫలము లభించి శివసాయుజ్యము లభిస్తుందని పండిత శ్రేష్ఠులు 'శివరాత్రి మహత్యం' గురించి వివరిస్తూ ఉంటారు. ఇంతటి విశిష్టమైన 'మహాశివరాత్రి' పుణ్యదినం రోజున సమీప శివక్షేత్రాలైన శ్రీశైలం, అమరావతి, కోటప్పకొండ, శ్రీ కాళహస్తి, ద్రాక్షారామం మొదలైన వాటిలో విశేషార్చనలు జరుగుతాయి వాటిని దర్శించి మనమంతా పునీతులౌదాము.

# పట్టుదలతోనే ఉన్నత శిఖరాలు




(మొదటి పేజీ తరువాయి..)

మాలావత్ పూర్ణ పేర్కొన్నారు. పటాన్‌చెరు మండలం చిన్న కంజర్ల గ్రామం లోని విజ్ఞాన్ విద్యాలయంలో శనివారం వార్షిక క్రీడా దినోత్సవం (సమన్వయ 2026) వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్వతారోహకురాలు మాలావత్ పూర్ణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడలను కూడా సమ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందించడానికి ఎంతో దోహదపడతాయని చెప్పారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే పట్టుదల, శ్రమ, క్రీడాస్ఫూర్తి ఎంతో అవసరమని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్ పర్సన్ రాణి రుద్రమ దేవి మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధి కోసం తమ పాఠశాలలో చదువుతో పాటు అన్ని రకాల క్రీడా పోటీలు, సైన్స్ ప్రాజెక్టులు, సాంస్కృతిక ,వ్యవస్థాపకత. కార్యక్రమాలు ,సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం తమ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. విజ్ఞాన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మవల్లి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో జట్టు భావన, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు .క్రీడా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ముఖ్య అతిథి బహుమతులు అందజేశారు. మొత్తం కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.




# ప్రజా ప్రతినిధులను కలిస్తేనే ఇంటి అనుమతులా?

(మొదటి పేజీ తరువాయి..)

సరిపోతుందని, మిగతా అనుమతుల ప్రక్రియను తామే చూసుకుంటామని చెప్పుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. తమ షరతులకు ఒప్పుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని, లేకపోతే సమస్యలు తలెత్తవచ్చని సూచిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**రియల్ ఎస్టేట్ జోరులో కొత్త నిబంధనలు?**

మండల పరిధిలో ఇటీవల రియల్ ఎస్టేట్ వ్యాపారం వేగంగా విస్తరించింది. అనేక గ్రామాల్లో పెద్ద ఎత్తున వెంచర్లు ఏర్పడి, ప్లాట్ల కొనుగోలుదారులు ఇళ్ల నిర్మాణాలకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్త పాలకవర్గాలను ముందుగా కలవాలని ఆదేశాలు జారీ అవుతున్నాయనే విశ్వసనీయ సమాచారం బయటకు వస్తోంది.

**అధికారుల స్పందన ఏమిటి?**

ఈ వ్యవహారంపై అధికారికంగా ఎలాంటి స్పష్టత లేకపోయినా, నిర్మాణ అనుమతుల ప్రక్రియ ప్రభుత్వ నిబంధనల ప్రకారమే సాగాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజా ప్రతినిధుల జోక్యం పరిమితులు ఏమిటన్న అంశంపై చర్చ నడుస్తోంది. నిర్మాణ అనుమతుల విషయంలో పారదర్శకత పాటించాలన్న డిమాండ్ ప్రజల నుండి వినిపిస్తోంది.

# శిలువ గుట్ట జాతర ఉత్సవాలు

కొండాపూర్ మేజర్ న్యూస్





# పెద్దారెడ్డిపేటలో కొలువుదీరిన మంత్రిత్వ క్యాబినేట్...



**పుల్కల్ మేజర్ న్యూస్;**

మండల పరిధిలోని పెదరెడ్డిపేట్ గ్రామ పంచాయితీలో గ్రామ ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుడా సేవలను సులభతరం చేసేందుకు గ్రామ పంచాయితీలో 10 మంది సభ్యులతో వివిద శాఖలకు మంత్రిత్వ క్యాబినేట్ ఏర్పాటు చేశారు. పెద్దారెడ్డిపేట గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ అభివృద్ధి కోసం, ప్రజలకు సేవలను సులభతరం చేసేందుకు సర్పంచ్ కుమ్మరి అనసూయ లింగయ్య అద్వర్యంలో గ్రామ పరిపాలన మంత్రిత్వ శాఖలను ఏర్పాటు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యల పరిష్కారం కోసం వివిధ శాఖలకు సంబంధించి 10 మంది సభ్యులతో ముఖ్యమైన శాఖలకు మంత్రులను గ్రామ పంచాయితీ వద్ద ప్రజల సమక్షంలో వివిద శాఖలకు సంబందించి 10 మంది మంత్రులను ఏకగ్రీవంగా ఎన్నుకుని మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేశారు. దేవాలయ, వ్యవసాయ శాఖలు అనిత రామచందర్, త్రాగునీటి శాఖ నదరి కమలమ్మ మల్లేశం, పారిశుధ్య శాఖ చాకలి ఎల్లయ్య, రేవిన్యూ, పింఛన్ శాఖ శశికళ మహేష్, మైనింగ్, మార్కేటింగ్ శాఖ రాములమ్మ అంజయ్య, విద్యుత్ శాఖ ఆకుల యాదుల్, హోమ్, ఎక్సైజ్ శాఖ ఎర్ర మల్లేశం, రోడ్లు, గృహ నిర్మాణ శాఖ పోలీస్ నరేష్, విద్య, ఉపాధి శాఖలు కొత్తగాడి విజయ్, పరిపాలన విప్ తలారి రవిలను పంచాయితి గ్రామ సభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా కొలువుదీరిన మంత్రులు ప్రజలకు అందుబాటులో ఉంటు అయా శాఖలకు సంబందించిన సమస్యలను పరిస్కరించాడానికి కృషి చేస్తారని సర్పంచ్ తెలిపారు. గ్రామంలోని అర్హులందరికి సర్వే నంబర్ 255, 257, 261 లోని 2-23 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి గ్రామ సభలో తీర్మాణం చేశారు. గ్రామంలో రోడ్లకు ఇరు వైపుల ఉన్న చెత్తచేదరాన్ని తోలగించాలని చేత్త రహిత గ్రామంగా చేయాలని తీర్మానించారు. గ్రామ ప్రధాన కూడలిలో శివాజీ విగ్రహా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గ్రామంలో ఇంటి నంబర్లు క్రమబద్ధికరించడానికి నిర్ణయించారు. గ్రామన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి అదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ అనుసూజ లింగాయ్య తెలిపారు. ఇప్పటికే గ్రామంలో అనేక సమస్యలను గుర్తించామని వాటిని త్వరలో పనులు చేపట్టి సమస్యలను పరిస్కరిస్తామని తెలిపారు.

# మహా శివరాత్రి మహోత్సవాలు

**కంది మేజర్ న్యూస్**



కాశీపూర్ గ్రామంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 15, 16 తేదీలలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 15, 2026 కార్యక్రమాలు ఉదయం 5:00 గంటలకు అభిషేకం11:0012:00 గంటల వరకు అలంకరణమధ్యాహ్నం 2:00 గంటలకు కళ్యాణ మహోత్సవం సాయంత్రం 4:00 గంటలకు పల్లకి సేవ 6:00 గంటలకు ఉపవాస విరమణ రాత్రి 9:00 గంటలకు భజనలు 11:30 గంటలకు లింగోద్భవ అభిషేకం ఫిబ్రవరి 16, 2026 కార్యక్రమాలు ఉదయం 5:00 గంటలకు ధ్వజారోహణం 7:00 గంటలకు అభిషేకం 9:00 గంటలకు ఆంజనేయ స్వామివారి చందనం పూజ 10:00 గంటలకు అన్నప్రసాద వితరణ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు గోపులారం స్వర్ణలత, వెంకటేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# వరుసగా మూడు సార్లు గెలుపుతో అపర్ణ పాటిల్ రికార్డు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



మున్సిపల్ ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు గెలిచి అపర్ణ పాటిల్ రికార్డు నెలకొల్పారు. 2014 లో 20 వ వార్డు నుండి 2020 లో 26 వ వార్డు నుండి తాజాగా 26 వ వార్డు నుండి మళ్ళీ గెలుపొందిన ఆమె గెలుపు హ్యాట్రిక్ కొట్టారు. వార్డు ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తీరుస్తూ ప్రజల ప్రేమాభిమానాలే తనను మళ్ళీ గెలిపిస్తున్నాయని ఆమె అన్నారు. నిరంతరం ప్రజా సేవలో ఉంటూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని ఆమె అన్నారు.

# భక్తి ముందు ఇరుముడి భారం ఎంత?

## అతి చిన్న వయసులో శివదీక్ష తీసుకొని శ్రీశైలం వెళ్ళిన చిన్నోడు

## ఇరుముడితో చిన్నారిని చూసి భక్తి భావంతో సంబుర పడిన ప్రజలు



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలోని షెడ్డి వినోద్ ,శ్వేత దంపతుల కుమారుడు చిన్నారి హరిహరన్ (4) అతి చిన్న వయసులో శివదీక్ష తీసుకొని అందరిని ఆకట్టుకుంటున్నాడు. 41 రోజులపాటు కఠోరమైన శివదీక్ష నియమాలు పాటించి శనివారం దీక్ష ఇరుముడిని కట్టుకొని శ్రీశైల పుణ్యక్షేత్రానికి బయలుదేరి వెళ్ళాడు. చిన్నపిల్లలు మొబైల్ ఫోన్లు చూస్తూ కాలక్షేపంతో చదువును నిర్లక్ష్యం చేస్తున్న ఈ రోజుల్లో నాలుగు సంవత్సరాల అతి చిన్న వయసులో తల్లిదండ్రుల మాట బుద్ధిగా వింటూ 41 రోజు ప్లాటు శివదీక్ష చేపట్టి కఠినమైన నియమాలు పాటించి దీక్ష పూర్తి చేసిన హరిహరన్ ఇరుముడి నెత్తిన పెట్టుకొని శ్రీశైలానికి వెళ్లడం చూసిన భక్తులు అందరూ భక్తి భావంతో పులకించిపోయారు. చిన్నారి హరిహరన్ ముద్దు ముద్దు మాటలు... మాట్లాడుతూ ఓం నమశ్శివాయ నామస్మరణతో శ్రీశైల మల్లికార్జునుని దర్శనం కోసం బయలుదేరి వెళ్లడం పట్టణంలో చర్చనీయాంశమైంది. చిన్నారి హరిహరన్ శివ దీక్ష అలంకరణలో చూసిన ప్రజలంతా భక్తి భావంతో సంబరపడడం కనిపించింది.

# రామాయంపేటలో ఫ్లెక్సీ వివాదం.

## వెంకటాపూర్ సర్పంచ్ ఫిర్యాదు.

## ఆ..ఫ్లెక్సీ చించింది గిట్టని వారే..!


రామాయంపేట, పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక సర్పంచ్ ఫ్లెక్సీని చించి వేయడం చర్చనీయాంశంగా మారింది. మండల పరిధి వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ వెంకు గారి ఉమా,సంజీవరెడ్డి మహా శివరాత్రి వేడుకల ఫ్లెక్సీ కట్టారు.మెదక్ చౌరస్తాలో ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ హనుమంతరావు లకు శుభాకాంక్షలు తెలుపుతూ పెద్ద వాటివి వేశారు.అయితే గుర్తు తెలియని వ్యక్తులు సర్పంచ్ ఫ్లెక్సీలు చించి వేసి,ధ్వంసం చేశారంటూ సర్పంచ్ భర్త సంజీవరెడ్డి సోదరుడు వెంకట్ రెడ్డి రామాయంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.కాగా ఎవరు చించి వేశారనే విషయమై రామాయంపేటలో చర్చ జరుగుతుంది. సంజీవరెడ్డికి గిట్టని వ్యక్తులే ఈ పని చేశారని అంటున్నారు.ఈ విషయమై రామాయంపేట ఎస్సై బాలరాజు దృష్టికి తీసుకెళ్లగా విచారణ జరుపుతున్నామని, సిసి పుట్టేజ్ ఆధారంగా బాధ్యులపై చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.




# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లను ప్రకటించిన పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి,సదాశివపేట మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ లను పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రకటించారు. సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ గా కూన వనిత సంతోష్, వైస్ చైర్మన్ గా షఫీ, అదేవిధంగా సదాశివపేట మున్సిపల్ చైర్మన్ గా మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ గా రేణుక చిరులను ఎంపిక చేసారు. సంగారెడ్డి సదాశివపేట మున్సిపాలిటీల పరిధిలోని ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి అత్యధిక సీట్లు ఇచ్చి మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చిన ప్రతి ఒక్క ఓటరుకు జగ్గారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తామని ఆయన అన్నారు. సోమవారం చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక జరుగుతుందని ఆయన ప్రకటించారు.



# దోపిడీలు,దొంగతనాలకు పాల్పడిన ఇరువురి రిమాండ్




**మద్దూర్/మేజర్ న్యూస్.....**

మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాలలో దోపిడీలు, దొంగతనాలకు పాల్పడిన ఇద్దరి నిందితులను అరెస్టు చేసి శనివారం జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు హుస్నాబాద్ ఏసీపీ సదానందం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఏసిపి సదానందం తెలిపిన వివరాల ప్రకారం మద్దూర్ ఉమ్మడి మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన గూడెల్లి రమేష్, లింగాపూర్ గ్రామానికి చెందిన మాసంపల్లి రాములు అను వ్యక్తులు గత కొంతకాలంగా సులభంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో 2025 నవంబర్ నెల నుండి నర్సాయపల్లి గ్రామానికి చెందిన ఓ భార్యాభర్తలను బెదిరించి మూడు తులాల బంగారు పుస్తెలతాడు, రెండు తులాల నల్లపూసలు, 53వేల నగదు దోచుకున్నారని, దీనితో పాటు బైరాన్ పల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ మేడలో ఉన్న బంగారం దోచుకునేందుకు ప్రయత్నించినారని, జాలపల్లి గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లోకి చొరబడి ఒక జత పది తులాల వెండితోపాటు ఐదు వేల రూపాయల నగదు దొంగలించారని, కూటిగల్ గ్రామంలో జరిగిన సమ్మక్క సారలమ్మ జాతర కు వస్తున్న ఓ భక్తుడిని కూటీగల్ గ్రామ సమీపంలో కత్తితో బెదిరించి గొర్రెపిల్ల తో పాటు తన వద్ద ఉన్న నగదు సెల్ ఫోన్ ను దోచుకున్నారని తెలిపారు. దోపిడీకి పాల్పడిన డబ్బులతో క్రికెట్ బెట్టింగ్ గోవా క్యాసినో ఇతర జూదాల్లో ఖర్చు చేసినట్లు నిందితులు ఒప్పుకున్నట్లు ఏసిపి సదానందం తెలిపారు. ఈ దొంగ తనాలకు పాల్పడి బంగారు వెండి వస్తువులను కీప్యాడ్లను అమ్ముకోవడానికి వెళుతుండగా లింగాపూర్ గ్రామ శివారులో బైక్ పై అనుమానాస్పదంగా తిరుగుతున్న సమయంలో స్థానిక పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుల నుండి నర్సాయపల్లి గ్రామానికి చెందిన మూడు తులాలు బంగారు పుస్తెలతాడు నల్లపూసల తాడు రెండు తులాలు, జాలపల్లి గ్రామానికి చెందిన పది తులాల వెండి పట్టగొలుసులు, హోండా షైన్ మోటార్ సైకిల్, ఓ కత్తి, ఐటెల్ కంపెనీ కీప్యాడ్ ఫోన్, కూటిగల్ శివారులో నిందితుల సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బంగారం వెండి ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యంగా మహిళలు వృద్ధులు ఒంటరిగా ఉన్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో సిసి కెమెరాలు అన్నిగా తక్కువగా ఉండడంవల్ల ఇలాంటి దొంగతనాలను పట్టుకోవడం పోలీసులకు సవాల్గా మారుతుందని అన్నారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామ ప్రవేశ మార్గాలు నిష్క్రమణ మార్గాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి వద్దకు వచ్చినప్పుడు వారిని లోపలికి రానివ్వకూడదని మాటలతో నమ్మించే ప్రయత్నం చేసే అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ రమేష్, మద్దూర్ ఎస్సై ఆసిఫ్, చేర్యాల మద్దూర్ కానిస్టేబుల్ లు ఏం రవి, పి అనిల్, పి నాగరాజు, ఏ గణేష్, లను సిద్దిపేట పోలీస్ కమిషనర్ సి పి రష్మీ పెరుమాళ్ అభినందించారు.

### దుబ్బాక నుండి యాదగిరి గుట్టకు బస్ వేయాలని..

# గజ్వేల్ ప్రజ్ఞపూర్ డిపో అసిస్టెంట్ మేనేజర్ కు వినతి పత్రం

**దుబ్బాక మేజర్ న్యూస్..**

### డెవలప్మెంట్ పోరం అధ్యక్షులు మాడబోయిన శ్రీకాంత్...



దుబ్బాక నుండి యాదగిరిగుట్ట కు గజ్వేల్ భువనగిరి మీదుగా నూతన బస్ సర్వీస్ ప్రారంభించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో అసిస్టెంట్ మేనేజర్ బాబు నాయక్ కు దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు మాడబోయిన శ్రీకాంత్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డిపో అసిస్టెంట్ మేనేజర్ కు విన్నవించారు. ఈ రూట్ లో యాదగిరిగుట్టకు బస్ నడిపించడం వలన దుబ్బాక పట్టణంతో పాటు దుబ్బాక మిరిదొడ్డి తొగుట గజ్వేల్ మండలాలలోని సుమారు 60 గ్రామాల ప్రజలకు యాదగిరిగుట్టకు భువనగిరికి స్వర్ణగిరికి ప్రజా రవాణా సౌకర్యం ఏర్పడుతుందని తెలిపారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ బస్ సర్వీస్ వేయుటకు సానుకూలంగా స్పందించారని అయన తెలిపారు.

# దుబ్బాక మున్సిపాలిటీ పీఠం బి అర్ ఎస్ పార్టీ కే..

### రెండవ సారి మున్సిపాలిటీ పీఠం దక్కించుకున్న బి అర్ ఎస్ పార్టీ...
### బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థులు 11..
### బి అర్ ఎస్ పార్టీ లో చేరిన స్వతంత్ర అభ్యర్థి చాంద్ మియా 1
### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నాలుగురు 4...
### బి జె పి పార్టీ అభ్యర్థులు ఇద్దరు2..
### స్వతంత్రులు అభ్యర్థి ఒక్కటి 1. ఏ ఐ ఎఫ్ బి పార్టీ అభ్యర్థి 1.




**దుబ్బాక మేజర్ న్యూస్....**

దుబ్బాక మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఘన విజయం సాధించింది. దుబ్బాక మున్సిపల్ పట్టణ ప్రజలు రెండవసారి పట్టం కట్టారు. మున్సిపల్ పరిధిలో 20వార్డులు ఉండగా మూడు పార్టీలకు గాను హోరా హోరీగా ప్రచారాలు నిర్వహించినప్పటికీ బి అర్ ఎస్ పార్టీ 11. కాంగ్రెస్ పార్టీ 04. బి జె పి పార్టీ 02. స్వతంత్ర అభ్యర్థులు 02.అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 01.గెలుప్గెలుపొందారు. మొదటి రౌండ్ లోనే బి అర్ ఎస్ పార్టీ బోణికొట్టింది. 1వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి కోటగళ్ల రమ్య. సమీప అభ్యర్థి పై 238 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 3వ వార్డులో బి అర్ ఎస్ పార్టీ బి జె పి పార్టీ బలపరిచిన అభ్యర్థులకు సమానమైనంగా 266 ఓట్లు రావడం తో అధికారులు రెండుసార్లు. రికౌంటిగ్ చేసిన పలితం మారకపోవడంతో చివరకు లక్కీ డ్రా తీయడం తో బి అర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కంకణాల ఎల్లవ్వ కు అదృష్టం వరించింది. 4వ వార్డు బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థి అధికం బాలకిషన్ గౌడ్. 374 ఓట్లతో గెలుపొందారు. 5వ వార్డు బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థి నిరోష వెంకటస్వామి సమీప అభ్యర్థి పై 121ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు. 6వ వార్డు బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థి మూర్తి సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి. 420ఓట్లతో గెలుపొందారు. 7వ వార్డు బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థి గోవిందగారి శోభారాణి విష్ణువర్ధన్ రెడ్డి 512ఓట్లతో గెలుపొందారు. 9వ వార్డు బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థి వనం రమేష్ 274 ఓట్లతో గెలుపొందారు. 12వ వార్డు బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థి బండి శ్రీలేఖరాజు 406 ఓట్లమేజారీటితో గెలుపొందారు. 13వ వార్డు బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థి అస సులోచన స్వామి. 348 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 16వ వార్డు బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థి దేవుని రాజు 395ఓట్లమెజారిటీతో విజయం సాధించారు. 19వ వార్డు బి అర్ ఎస్ అభ్యర్థి శ్రీరామ్ సంగీత. రవీందర్ 410ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తునికి సురేష్ 471ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనంతుల బాగ్యమ్మ శ్రీనివాస్ 479 అట్లామెజరిటీతో గెలుపొందారు. 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీరామ్ సరస్వతి నరేందర్ 420 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఐరేని అఖిల సాయి తేజ 392ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. బి జె పి పార్టీ బలపరిచిన అభ్యర్థులు. 2వ వార్డు బి జె పి పార్టీ అభ్యర్థి గంబీర్ పూర్ కనక రాజు. 369 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 8వ వార్డు బి జె పి పార్టీ అభ్యర్థి మెరుపుల సాయి కుమార్ గౌడ్ 355 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థులు 11వ వార్డు స్వతంత్ర అభ్యర్థి నందాల శ్రీకాంత్. 432ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 17వ వార్డు స్వతంత్ర అభ్యర్థి మహమ్మద్ చాంద్ మియా 420ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 10వ వార్డు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ బలపరిచిన అభ్యర్థి బడుగు రాజు 476 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. శనివారం రోజున స్వతంత్ర అభ్యర్థి మహమ్మద్ చాంద్ మియా బి అర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బి అర్ ఎస్ పార్టీ లోచేరారు. దీంతో బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థుల సంఖ్య 12కు చేరింది.



## చివరి ఆయకట్టు రైతులకు

# సాగునీరు అందేలా చూడాలి

**-సాగునీటిని వదిలిన మా పంటలకు అందడం లేదు**

**-కాలువలో పేరుకుపోయిన చెట్లు మట్టిని వెంటనే తొలగించాలి**

**-లక్ష్మీదేవి పల్లి గ్రామం వద్ద రైతుల నిరసన**



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:** మల్లన్నసాగర్ సిక్స్ ఆర్ కాలువలో అధికారులు నీటిని వదిలినప్పటికీ కాలువలో పెద్ద ఎత్తున తుంగ చెట్లు, మట్టి పేరుకుపోవడం వల్ల నీటి ప్రవాహం తగ్గడం వల్ల చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందడం లేదని సీతారాంపల్లి, మాచాపూర్, వెంకటరావుపల్లి, బద్నకల్ గ్రామాలకు చెందిన రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ స్టేజి వద్ద సిక్స్ ఆర్ కాలువలో పేరుకుపోయిన తుంగ చెట్లను, మట్టిని తీసివేయాలని కోరుతూ ఆయా గ్రామాల రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలువ చివరి ఆయకట్టు పరిధిలోని రైతులకు నీరు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, కాలువలో ఏర్పడిన అడ్డంకుల కారణంగా కట్ట తెగే ప్రమాదం కూడా ఉందని అన్నారు. వెంటనే కాలువలో ఉన్న తుంగ చెట్లు, మట్టి తొలగించి నీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే ఆందోళనను మరింత తీవ్రం చేస్తామని హెచ్చరించారు.

# పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలి

## జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్



**కొల్చారం సూర్య మేజర్ న్యూస్..** మెదక్ జిల్లా కొల్చారం ఏడుపాయలు నిర్వహిస్తున్న జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన పోలీస్ బందోబస్తును జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్ పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. భక్తుల రాకపోకలు సజావుగా జరిగేలా ట్రాఫిక్ నియంత్రణ చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, క్యూలైన్ల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. జాతర ప్రాంగణం, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, దర్శన మార్గాల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించాలని, కంట్రోల్ రూమ్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అదేవిధంగా విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, సహనం మరియు బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. భద్రతలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల మధ్య సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. పరిశీలన అనంతరం అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ఏడుపాయల అమ్మవారి దర్శనం చేసుకున్నారు.



# ఘనంగా వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం....



**మద్దూరు/మేజర్ న్యూస్....** మద్దూరు మండలంలోని లగ్నూర్ వీరభద్ర స్వామి ఆలయంలో శనివారం భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు దూస కంటి వేణు శర్మ, రాజేష్ శర్మ, నవీన్ శర్మ, వంశీ శర్మల వైదిక నిర్వహణలో కళ్యాణోత్సవాన్ని అత్యంత శాస్త్రపకంగా జరిపించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఆలయ పరిసరాలన్నీ భగవన్నామ స్మరణతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు ప్రతి కంతం రామ్మూర్తి, గ్రామ సర్పంచ్ కాసర్ల రేణుక కనకరాజు, ఉప సర్పంచ్ బెదద శివకుమార్, కమిటీ చైర్మన్ రాపాక కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు జీడి కంటి సుదర్శన్, రామడుగు బాలరాజు, జీడి కంటి సురేష్, విజయ డైరీ పాలకేంద్రం చైర్మన్ రాపాక బుచ్చిరెడ్డి, పారుపల్లి ప్రకాశం, నంద బాల్ సిద్ధులు, అన్నోజు కనకాచారి, వద్లూరి జగదీశ్వర్, వలబోజు పరమేశ్వర్, నంద సిద్ధులు, మరాటి చందు, ఇర్రి నరోత్తం, తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి గట్టు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు.....



**మద్దూర్/మేజర్ న్యూస్....** ఉమ్మడి మద్దూరు మండలంలోని కొండాపూర్ గ్రామంలో గల శ్రీ గట్టు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. నేడు ఆదివారం మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమై ఈనెల 19న ముగి యనున్నాయి. భక్తుల కోరిన కోరికలు నెరవేర్చి గుండాల నుంచి గట్టెక్కించే దేవదేవునిగా శ్రీ గట్టు మల్లికార్జున స్వామి భక్తులచే పూజలు అందుకుంటున్నాడు. కాకతీయ కాలంలో నిర్మితమైన ఈ ఆలయం ప్రాచీన శైవ క్షేత్రంగా ప్రాచుర్యం పొందింది. ప్రతి ఏటా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని సుమారు వారం రోజులపాటు గట్టు మల్లికార్జున స్వామి జాతర జరగనుంది. ఈ జాతరకు గిరిజనులతో పాటు యాదవులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుంటారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం నుంచి రాత్రి వరకు అర్చనలు అభిషేకాలతో పాటు భజన కార్యక్రమాలు జరగనున్నాయి. లింగోద్భవ వేల మహాన్యాన పూర్వ రుద్రాభిషేకం తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా పెద్ద పట్నం అగ్ని గుండాల ప్రవేశం కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ చైర్మన్ భీమగొని సాగర్, కమిటీ నిర్వాహకులు, అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు ఆయా గ్రామాలనుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరారు.

# ప్రజల దాహార్తి తీర్చడమే నా లక్ష్యం

## అభివృద్ధి దిశగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా : - సర్పంచ్ నెల్లి రాజుసంగమేశ్వర్



**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**

ప్రజల దాహార్తి తీర్చడమే నా లక్ష్యమని కొల్చారం మండలంలోని రాంపూర్ సర్పంచ్ నెల్లి రాజు సంగమేశ్వర్ అన్నారు. శుక్రవారం రాంపూర్ గ్రామంలో నాలుగో వార్డులో తాగునీరు సమస్య ఉండడంతో సర్పంచ్ తన ఇంటి వద్ద ఉన్న స్థలంలో బోరు వేసి ప్రజల దారిది తీర్చేందుకు బోరు మోటర్ ను వేసి ప్రారంభించారు .ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై తను అహర్నిశలుగ కృషి చేస్తానని పేర్కొన్నారు గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని పేర్కొన్నారు 10 రోజుల్లో గ్రామంలో పెద్దమ్మ తల్లి నాలుగవ వార్షికోత్సవం పండగ ఉండడంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోచయ్య గంగరాజు మధు రవి ముదిరాజ్ మల్లేశం రాము తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నియమాలకనుగుణంగా...

# మున్సిపల్ చైర్ పర్సన్ / వైస్ చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహణ



(మొదటి పేజీ తరువాయి..)

ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు..తెలంగాణ మున్సిపాలిటీస్ యాక్ట్, 2019, 16.01.2020 నాటి ఎన్నికల నిర్వహణ నియమాల ప్రకారం చట్టబద్ధ విధానాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశం చెల్లుబాటు కావాలంటే మొత్తం అర్హత గల సభ్యులలో కనీసం 50 శాతం మంది హాజరు తప్పనిసరిగా ఉండాలన్నారు.ప్రత్యక్షంగా ఎన్నికైన వార్డు సభ్యులకు ఉదయం 11.00 గంటలకు... ప్రమాణ స్వీకారం నిర్వహించాలని.మధ్యాహ్నం 12.30 గంటలకు చైర్పర్సన్ / అనంతరం వైస్ చైర్పర్సన్ ఎన్నిక నిర్వహించాలన్నారు.ఫామ్ -ఏ , ఫామ్– బి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థుల అధికార ప్రతినిధిత్వానికి సంబంధించి...ఫామ్ -ఏ ఎన్నికకు ముందు రోజు ఉదయం 11.00 గంటలలోగా సమర్పించాలని..ఫామ్– బి ఎన్నిక రోజు ఉదయం 10.00 గంటలలోగా సమర్పించాలన్నారు.భద్రతా ఏర్పాట్లు పోలీసు అధికారులకు కలెక్టర్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.సమావేశ ప్రాంగణం వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని...బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు అనధికారిక వ్యక్తుల ప్రవేశం నిరోధించాలని..అవసరమైతే ఎన్నికైన సభ్యులకు భద్రత కల్పించాలన్నారు.పారదర్శకంగా... స్వేచ్ఛాయుతంగా.. నిష్పాక్షికంగా. చట్టబద్ధంగా.. ఎన్నిక నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# జాతర ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ నగేష్

## పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారని అంచనా



**కొల్చారం మేజర్ న్యూస్.......**

మహాశివరాత్రి పురస్కరించుకొని ఏడుపాయల్లో జాతర ఏర్పాటను అడిషనల్ కలెక్టర్ నాగేష్ పరిశీలించారు. భక్తులు దూరప్రాంతాల నుండి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్ర ఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా తగు ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. దాదాపుగా 10 లక్షల మంది ఏడుపాయల జాతరకు తరలివస్తారని అంచన వేసి చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లోనే ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల వన దుర్గమ్మ దర్శనం కోసం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు రాజేశ్వరిస్వామి గుట్ట ముస్తాబు,

**తూప్రాన్ మేజర్ న్యూస్.**

లింగారెడ్డిపేట గ్రామ శివారులోని రాజరాజేశ్వర స్వామి గుట్ట శివరాత్రి ఉత్సవాలకు సిద్ధమైంది. గ్రామ సర్పంచి శివ్వగోని పెంటాగౌడ్ ఆధ్వర్యంలో



ఆలయం,గుట్ట పరిసరాలు విద్యుత్ లైట్లతో అందంగా ముస్తాబైంది. ఆదివారం రోజున ఉదయం 8:00 గంటలకు గణపతి పూజ, అఖండ దీపా ధారణ, ఆంజనేయ స్వామి వారి పూజ, రుద్రాభిషేకం ,సామూహిక అభిషేకములు మరియు విశేష పూజలు జరుగుతాయి. సాయంత్రం 7:00 గంటల నుండి స్వామివారినీ పల్లకి సేవలో గుడి వద్దకు ఊరేగింపుగా తీసుకురావడం జరుగుతుంది .రాత్రి 10 గంటలకు స్వామివారి కళ్యాణం జరుగుతుంది.అనంతరం తూప్రాన్ అనంతరం శ్రీ షిరిడి సత్యసాయి బాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో బజన కార్యక్రమం. సోమవారం రోజున ఉదయం 7:00గంటల నుండి స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తారు.తదుపరి మధ్యాహ్నం 1:00 గంటలకు మహాఅన్నదాన కార్యక్రమం జరుగుతుంది. ప్రజలు పెద్ద సంఖ్యలో ఉత్సవాల్లో. పాల్గొని అతి ప్రాచీనమైన 150 సంవత్సరాల చరిత్ర కలిగిన రాజరాజేశ్వరి స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని లింగారెడ్డిపేట గ్రామ సర్పంచి పెంటా గౌడ్ కోరారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడమే నా లక్ష్యం

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**

మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలోనూతనంగా ఎన్నికైన సర్పంచ్ పుట్లగళ్ల మోహన్ శనివారం మొట్టమొదటి గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ తాగునీటి సమస్య పారిశుద్ధ్య కార్మికులతో మురికి కాలువలు తీయించడం విద్యుత్ స్తంభాలు వీధిలైట్లు తదితర అంశాలపై సర్పంచ్ పుట్లగళ్ల మోహన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్ ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# కొడంగల్ మాదిరే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రమంతా పాటించాలి



**▶▶ బీసీలకు 70 మున్సిపల్ చైర్మన్లు,4 మేయర్లు ఇవ్వాలి ▶▶ బీసీలను అత్యధికంగా గెలిపించిన బహుజనులకు అభినందనలు ▶▶ సీఎం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి ▶▶ బిజెపి కరీంనగర్ మేయర్ స్థానం బీసీలకు ఇవ్వాలి ▶▶ కాంగ్రెస్ 60 మున్సిపల్ చైర్మన్లు బీసీలకు ఇవ్వాలి ▶▶ బిఆర్ఎస్ 10 చైర్మన్లు ఇవ్వాలి ▶▶ ఇవ్వని పార్టీని బీసీ వ్యతిరేక పార్టీగా గుర్తిస్తాం ▶▶ రాజకీయ పార్టీలను డిమాండ్ చేసిన బీసీ పొలిటికల్ ఫ్రంట్ నేతలు**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కొడంగల్ లో గెలిచిన మూడు స్థానాలలో రెండు బీసీలకు ఇచ్చినట్లుగానే రాష్ట్రమంతట 60 మున్సిపల్ చైర్మన్ లు కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇవ్వాలని బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్ డిమాండ్ చేశారు.బీసీలకు 116 మున్సిపల్ లో 70 మున్సిపల్ చైర్మన్ పదవులు, 7 కార్పొరేషన్ పదవుల్లో 4 మేయర్ స్థానాలు అన్ని పార్టీలు కేటాయించాలని సూచించారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ అంబాల నారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలకు ఓట్లు వేసి గెలిపించిన బహుజనుకు అభినందనలు తెలిపారు.

మున్సిపల్ ఎన్నికల్లో 53 శాతం కాంగ్రెస్, 53 శాతం బి.అర్. ఎస్ , 49 శాతం బిజెపి పార్టీలు టికెట్లు ఇచ్చాయి.రిజర్వేషన్ల పరంగా 31శాతం బీసీలకు అవకాశం వచ్చినప్పటికీ 48 శాతం జర్నల్ స్థానాలలో దోపిడి ఆధిపత్య కులాలతో పోటీ పడి అత్యధికంగా స్థానాలలో బీసీలు గెలుపొందారన్నారు కాంగ్రెస్ పార్టీ 80 స్థానాలు మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకుంటున్న సందర్భంగా 60 మున్సిపల్ చైర్మన్ పదవులు బిసిలకు ఇవ్వాలని, బిఆర్.ఎస్ 13 మున్సిపల్ చైర్మన్ స్థానాలలో 10 చైర్మన్ పదవులు బిసిలకు ఇవ్వాలని లేకుంటే బి ఆర్ ఎస్ పార్టీని బీసీ వ్యతిరేక పార్టీగా పరిగణించాల్సి వస్తుందని హెచ్చరించారు. 7 కార్పొరేషన్ లలో కాంగ్రెస్ పార్టీకి 5 మేయర్ స్థానాలలో 3 బీసీలకు మేయర్ పదవులు ఇవ్వాలని, కేంద్రమంత్రి బండి సంజయ్ బీసీ ల పక్షపాతే అయితే, కరీంనగర్ మేయర్ పదవి బీసీలకు ఇచ్చి చిత్త శుద్ధిని చాటుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్ల పట్ల,బీసీ బడ్జెట్ పట్ల ,మంత్రి పదవులు ,నామినేటెడ్ పదవులలో తీవ్ర అన్యాయం చేసిన విషయం లోకానికి తెలుసునని అన్నారు. బిసి బిల్లు విషయం లో దేశానికి తెలంగాణ రోల్ మాడల్ అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మున్సిపల్ ఎన్నికల్లో బిసిల పట్ల మీకుందే చిత్త శుద్ధి చూపెట్టడానికి ఇదే మంచి అవకాశమని చెప్పారు. ఇప్పుడు ఎన్ని మున్సిపల్ చైర్మన్ లు ,ఎన్ని మేయర్ లు బీసీలకు ఇచ్చిన ,బిజెపి, బి,అర్,ఎస్, , కమ్యూనిస్టు పార్టీలు అడ్డు రావని తెలిపారు. ఇప్పుడు మీ చిత్త శుద్ధి నిరూపించుకోవాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు.అలా కాకుండా కాంపెయిన్ పేరుతో అగ్ర వర్ణ ఆధిపత్య దోపిడి వర్గాలకు గెలుపు గుర్రాల పేరుతో ఒకే సామాజిక వర్గానికి పదవులు కట్టబెడితే రాబోయే ఎన్నికల్లో మీ పార్టీలకు గ్రామాల్లో చావు దప్పుకొట్టిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎస్ దుర్గయ్య గౌడ్, కన్వీనర్స్ బైరు శేఖర్, అయిలి వెంకన్న గౌడ్ , ఎల్లికట్టే విజయ్ కుమార్ గౌడ్,ఉపాధ్యక్షులు నాగభూషణం, హైద్రాబాద్ అధ్యక్షులు దామోదర్,శ్రీకాంత్ గౌడ్,శ్రీను, నరేశ్ మాదిగ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# మున్సిపల్‌లో బీసీల విజయం ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రిజర్వేషన్ల రాజకీయ ఆటలో భాగంగా జరుగుతున్న ప్రతి ఎన్నికల్లో, బీసీలే పైచేయి సాధిస్తున్నారని, ఈ విజయం ప్రభుత్వానికి గడ్డి హెచ్చరికగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం పేర్కొన్నారు. అబిడ్స్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ రిజర్వేషన్ బిల్లుపై రాజకీయ పార్టీల వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి వివిధ బీసీ సంఘాల నాయకులు, మహిళా నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అధ్యక్షత వహించిన గుజ్జ సత్యం మాట్లాడుతూ, "బీసీ రిజర్వేషన్ బిల్లును రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకొని, అమలు విషయంలో మాత్రం అన్ని పార్టీలు బీసీలను మోసం చేశాయని ఆరోపించారు. ఎన్ని హామీలు ఇచ్చినా, అసలు బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్ కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు" అని మండిపడ్డారు.తాజా మున్సిపల్ ఎన్నికల్లో 116 మున్సిపాలిటీలు, 10 కార్పొరేషన్లలలో మొత్తం 2900 కు పైగా ఎన్నికలు జరిగిన వార్డుల్లో, మెజారిటీ బీసీ అభ్యర్థులు విజయాలు సాధించడం గమనార్హం. ఇందులో ఎక్కువ భాగం జనరల్ సీట్లలోనే వచ్చాయి, ఇది బీసీల ఐక్యతకు నిదర్శనం" అని అన్నారు.

రిజర్వేషన్ బిల్లుపై అన్ని రాజకీయ పార్టీలు ఒకే తాటిపై నడుస్తూ బీసీలను మోసం చేశాయి. కానీ మున్సిపల్ ఎన్నికల్లో బీసీ ఓటర్లు ఐక్యంగా నిలబడి, తమ వర్గానికి చెందిన అభ్యర్థులను గెలిపించడం చారిత్రాత్మకం" అని అన్నారు. గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ బీసీ అభ్యర్థులు జనరల్ సీట్లలో 43 శాతం సాధించారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో 53 శాతం విజయాలు సాధించడం గొప్ప మార్పుగా అభివర్ణించారు. బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుంద్రు కుమార స్వామి మాట్లాడుతూ, బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వకుండా, కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే ఉపయోగించుకోవాలని చూసే రాజకీయ పార్టీలకు ఈ ఎన్నికల ఫలితాలు గట్టి బుద్ధి చెప్పాయి" అన్నారు.బీసీ జేఏసీ కన్వీనర్ రాజునేత మాట్లాడుతూ బీసీల ఓటు శక్తి ఎంత ప్రభావవంతమో ఈ ఎన్నికలు రుజువు చేశాయని చెప్పారు.ఓబీసీ జాతీయ అధ్యక్షులు ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ "ఈరోజు వచ్చిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో 53% పైగా బీసీ అభ్యర్థులు విజయం సాధించడం బీసీ సమాజం ఇచ్చిన రాజకీయ తీర్పుగా చెప్పారు. రిజర్వేషన్ లేకపోయినా, బీసీలు తమ శక్తిని ప్రజాస్వామ్య మార్గంలో నిరూపించుకున్నారు" అని అన్నారు.బీసీ రిజర్వేషన్ బిల్లు, బీసీల రాజకీయ, సామాజిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమం మరింత ఉధృతం చేయాలని సమావేశానికి హాజరైన బీసీ నాయకులు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో బీసీ నేతలు మనోజ్ కుమార్, జోగు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరమ్ మేడ్చల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా సూరారం కావేరి ఎంపిక

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరమ్ మేడ్చల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా సూరారం కావేరిని నియమించినట్లు సంస్థ ఛైర్పర్సన్ డా. వ్యాసభట్ శ్రీవాణి చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్పందించిన సూరారం కావేరి మాట్లాడుతూ, "మా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ఛైర్పర్సన్ డా. వ్యాసభట్ శ్రీవాణి చౌదరి కి, మా నియామకానికి కృషి చేసిన తెలంగాణ ప్రధాన కార్యదర్శి జట్ల పద్మావతి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మానవ హక్కుల పరిరక్షణ కోసం మా శక్తి మేరకు పనిచేస్తాం. బాధితులకు అండగా నిలిచి, న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తాం," అని పేర్కొన్నారు. అలాగే, "సంస్థ అభివృద్ధికి సద్వ్యవస్థాపకతతో పనిచేస్తాం. హక్కులు భంగమవుతున్న ప్రతిసారి తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరమ్ తరఫున గట్టిగా స్పందిస్తాం. మా నియామకం సామాజిక బాధ్యతను మరింత పెంచింది," అని అన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు, స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు నూతనంగా నియమితులైన మేడ్చల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



హస్తినాపురం ఓపెన్ జిమ్ లో భారత వీర సైనికులకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది, ఆర్టీసీ రిటైర్మెంట్ సభ్యులు బాలాజీ, శ్రీనివాస్, బిఎస్ రావు, పిఎన్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, బిజెపి మాధవ రెడ్డి, రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు నెల్లోజు సల్వాచారిలు పాల్గొని దేశ రక్షణలో అమరులైన వీరులకు ఘనంగా నివాళులర్పించారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

## కూకట్‌పల్లి ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్త ప్రజలు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిం చారు. మహా శివరాత్రి పర్వదినం అందరికీ శాంతి, సౌభాగ్యం తీసుకురావాలని ప్రార్థిస్తూ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోక్సో కేసులో నిందితుడికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష



ఎల్బీనగర్,మేజర్ న్యూస్ ప్రతినిధి: నాగోల్ పోలీస్ స్టేషన్ లో 2021లో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి కోర్టు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. నాగోల్‌లోని బీరప్ప టెంపుల్, జైపూరీ కాలనీకి చెందిన పశువుల అంకిత్ (23) అనే యువకుడు, మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధింపులకు గురిచేసిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయగా, దర్యాప్తు అనంతరం నిందితుడిపై చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన రంగారెడ్డి జిల్లా ఫాస్ట్‌ట్రాక్ కోర్టు, సమర్పించిన సాక్ష్యాలు, ఆధారాలను సమగ్రంగా పరిశీలించి నిందితుడు దోషి అని నిర్ధారించింది. కోర్టు నిందితుడికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు రూ.10,000 జరిమానా విధించింది. అదనంగా బాధిత బాలికకు రూ.1 లక్ష పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఈ మేరకు శుక్రవారం న్యాయమూర్తి పద్మావతి తీర్పు వెలువరించారు. పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. ఇటువంటి కేసుల్లో బాధితులకు న్యాయం అందేలా దర్యాప్తు మరింత పటిష్టంగా కొనసాగిస్తామని తెలిపారు.

## పిల్లల ఎదుగుదల తగ్గినా, బరువు పెరిగినా ఆలస్యం చేయొద్దు : వైద్య నిపుణులు




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ ట్విన్ సిటీస్‌లో పిల్లల ఎదుగుదల లోపాలు, అధిక బరువు సమస్యలకు సమగ్ర పరిష్కారంగా 'గ్రోత్ అండ్ చైల్డ్‌హుడ్ ఒబెసిటీ క్లినిక్'ను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ టి ఉషారాణి మాట్లాడుతూ, ఇటీవల పిల్లలు ఎత్తులో పెరగకుండా బరువు మాత్రం వేగంగా పెరుగుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందన్నారు. క్రమం తప్పకుండా గ్రోత్ మానిటరింగ్, బిఎమ్ఐ ట్రాకింగ్, సరైన పోషకాహార సలహాలు తప్పనిసరి అని తెలిపారు. క్లినిక్ లక్ష్యాన్ని వివరిస్తూ విభాగాధిపతి డాక్టర్ రవీందర్ రెడ్డి పెరిగే మాట్లాడుతూ, చిన్న ఎత్తు లేదా అధిక బరువును తాత్కాలిక సమస్యగా తీసుకోకూడదని, ఇవి భవిష్యత్తు ఆరోగ్య సమస్యలకు సంకేతాలు కావచ్చని అన్నారు. ఈ క్లినిక్‌లో గ్రోత్ చార్టింగ్, ఒబెసిటీ రిస్క్ అసెస్‌మెంట్, మెటబాలిక్ స్క్రీనింగ్ సదుపాయాలు ఉంటాయని తెలిపారు. నియమిత వెల్-చైల్డ్ చెక్-అప్స్ ప్రాముఖ్యతపై డాక్టర్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రారంభ దశలోనే సమస్యలను గుర్తించి ఆహార, జీవనశైలి మార్పులతో సరిచేయవచ్చన్నారు. కుటుంబ జీవనశైలిలో మార్పుల అవసరాన్ని డా. టి స్వాతి వివరించారు. ప్రాసెస్డ్ ఆహారాల నియంత్రణ, శారీరక చురుకుదనం, సరైన నిద్ర, స్క్రీన్ టైమ్ తగ్గించడం కీలకమని సూచించారు. సమగ్ర శిశు సంరక్షణపై డా. మధు మోహన్ రెడ్డి మాట్లాడుతూ, నివారణాత్మక వైద్యం పిల్లల దీర్ఘకాల ఆరోగ్యానికి అత్యంత అవసరమని తెలిపారు. హార్మోనల్ మూల్యాంకనంపై డా. అమర్ నాథ్ కులకర్ణి మాట్లాడుతూ, తీవ్రమైన ఎదుగుదల లోపాలు లేదా స్థూలకాయం ఉన్న పిల్లలకు ఎండోక్రైన్ పరీక్షలు అవసరమన్నారు.




# శిలువ గుట్ట జాతర ఉత్సవాలు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

## గంగారం గ్రామంలో ఆధ్యాత్మిక వైభవం
## రెండు రోజులపాటు ఘనంగా వేడుకలు

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గంగారం గ్రామంలోని పరిశుద్ధ శిలువ గుట్ట జాతర ఉత్సవాలు ఫిబ్రవరి 14, 15 తేదీలలో రెండు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. గత 49 సంవత్సరాలుగా ఈ జాతర సంప్రదాయబద్ధంగా జరుగుతోందని రెవరెండ్ పాస్టర్ సత్యానందం తెలిపారు. సాయంత్రం 8 గంటలకు భక్తులు శిలువ గుట్టపైకి చేరుకోనున్నారు. 8.30 గంటలకు దైవ సేవకులచే శిలువ వెలిగింపు ఆరాధన, 9 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చనున్నారు. మెదక్ డీసీసీ చైర్మన్ ఎబినేజర్ రాజు ఆరాధనలో పాల్గొన నున్నారు. రాత్రి 11 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

**ఆదివారం ఆరాధన, ప్రసంగం**

ఉదయం 11 గంటలకు ప్రత్యేక ఆరాధన నిర్వహించనున్నారు. ముఖ్య ప్రసంగకర్తగా డాక్టర్ కె. రూబిన్ మార్క్ పాల్గొంటారు. మధ్యాహ్నం గ్రామ సంఘాల ఆధ్వర్యంలో కృతజ్ఞత కానుకలు సమర్పిస్తారు. సర్పంచ్ చిలుకమరి సరిత, అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఉంటుంది.


రాత్రి 10 గంటలకు గంగారం సంఘం తరఫున సోలోమన్ రాజ్ చరిత్ర భాగవతం నిర్వహిం చబడుతుంది.

**భక్తులకు విస్తృత ఏర్పాట్లు**

జాతరకు విచ్చేసే భక్తులకు తాగునీరు, విద్యుత్, భద్రత తదితర అన్ని సౌకర్యాలు కల్పిం చినట్లు నిర్వాహకులు తెలిపారు.




# నేడు శివరాత్రి సందర్భంగా వీరభద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు:



**కొల్చారం సూర్య మేజర్ న్యూస్...**

మెదక్ జిల్లా కొల్చారం మండలం కేంద్రంలోని పురా తన వీరభద్ర ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా స్థానిక వీరభద్ర ఆలయం కొల్చారం గ్రామంలో ప్రతి సంవత్సరం లాగా ఈ సంవ త్సరం కూడా ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహిం చబడును సాయంత్రం పూజల అనం తరం వీరభద్ర ఆల యంలో ఉపదీక్ష అనంతరం పండ్ల పంపిణీ జరగబడును వీరభద్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగును ఇట్టి కార్యక్రమం కు గ్రామంలో ప్రతి ఒక్క భక్తులు రాగలరని కోరుచున్నాము ఆలయ పూజారి బక్కప్ప ఆధ్వర్యంలో వీరభద్ర ఆలయ కమిటీ కొల్చారం తెలియజేశారు.

